క్లుప్తంగా...

సీఐఎస్ఎఫ్ బలగాల కవాతు

శంషాబాద్ రూరల్: సాధారణ ఎన్నికల నేపథ్యంలో మంగళవారం ఊట్‌పల్లి శివారులోని ఇందిరానగర్ దొడ్డి నుంచి తొండుపల్లి వరకు పోలీసులు కవాతు నిర్వహించారు. శంషాబాద్ పోలీసులతో పాటు సీఐఎస్ఎఫ్ బలగాలతో కవాతు చేశారు. ఈ కార్యక్రమంలో సీఐ ఎ.శ్రీధర్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

పోలీస్ అకాడమీలో రాష్ట్రీయ ఏక్తా దివస్



పోలీస్ అకాడమీలో ప్రతిజ్ఞ చేస్తున్న ఉన్నతాధికారులు

బండ్లగూడ: బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ హిమాయత్‌సాగర్ పరిధిలోని తెలంగాణ పోలీస్ అకాడమీలో 'రాష్ట్రీయ ఏక్తా దివస్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు తెలంగాణ పోలీస్ అకాడమీలో జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అకాడమీ అధికారులు, ఉన్నతాధికారులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. అకాడమీ డిప్యూటీ డైరెక్టర్స్ డాక్టర్ జానకీ షర్మిల, అనసూయ, శ్రీరామమూర్తి, రాఘవరావు, అసిస్టెంట్ డైరెక్టర్లు, డీఎస్పీలు, ఇతర పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హాలోవిన్ డే వేడుకలు



అత్తాపూర్: వినూత్న వేషధారణతో విద్యార్థులు అలరించారు. అత్తాపూర్‌లోని ఎడిఫై గ్లోబల్ స్కూల్‌లో అక్టోబర్ 31న హాలో విన్ డేను పురస్కరించుకుని హాలో విన్ ఫెస్టివల్ నిర్వహించారు. అమెరికా, యూరప్ దేశాల్లో హాలో విన్ డే పెద్ద ఎత్తున జరుపుకుంటారు. ఈ సందర్భంగా విద్యార్థులు హాలోవిన్ థీమ్‌లో గెటప్స్, ఫేస్ పెయింటింగ్, పంప్కిన్ కార్వింగ్, హాలో విన్ థీమ్ సెటప్‌తో అలరించారు. కార్యక్రమంలో పలువురు టీచర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో దేవాలయ సలహాదారు మృతి

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ బుద్వేల్‌లోని శివాంజనేయ స్వామి దేవాలయ ముఖ్య సలహాదారులు పి.సత్తయ్యయాదవ్ గుండెపోటుతో మృతి చెందాడు. ఆయన అంత్యక్రియలను సోమవారం రాత్రి నిర్వహించారు. 35 ఏళ్లుగా దేవాలయ ముఖ్య సలహాదారుడిగా ఉంటూ.. పలు సేవ కార్యక్రమాలను నిర్వహించారు. దేవాలయ పునర్నిర్మాణంలో ఆయన చురుకుగా పాల్గొని దేవాలయ అభివృద్ధికి తోడ్పాటును అందించారు. ఆయన మృతిపట్ల దేవాలయ కమిటీ సభ్యులతో పాటు స్థానిక ప్రాంత వాసులు సంతాపం ప్రకటించారు.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

మైలార్‌దేవ్‌పల్లి: ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఏఎస్సై వెంకట్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం .. ఒడిశా రాష్ట్రానికి చెందిన హరహరదాస్ (54) మండపాలు వేసే లేబర్. కాగా పని నిమిత్తం కాటేదాన్ లక్ష్మిగూడ ప్రాంతంలో అద్దెకు ఉంటున్నాడు. అతడికి భార్యతో పాటు ఇద్దరు సంతానం. మంగళవారం ఉదయం లక్ష్మిగూడలోని ఓ చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియాకు తరలించారు. ఈ మేరకు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

కొండాపూర్ బెటాలియన్‌లో ఓపెన్ హౌస్

గచ్చిబౌలి: పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా కొండాపూర్ బెటాలియన్‌లో ఓపెన్ హౌస్ ఏర్పాటు చేశారు. బుధవారం బెటాలియన్‌లో ఆయుధాలను ప్రదర్శనకు ఉంచారు. సంస్కృతి, శ్రీనిధి, కొలంబో స్కూల్ విద్యార్థులు ఓపెన్ హౌస్‌ను సందర్శించారు. ప్రజా రక్షణలో విధులు నిర్వహించే పోలీసుల వద్ద ఉండే వివిధ రకాల వెపన్స్ ఎలా పని చేస్తాయో విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్ కె.సుబ్రహ్మణ్యం, అసిస్టెంట్ కమాండెంట్లు నర్సింహస్వామి, దేవిదాస్ విక్రమ్ రాథోడ్, రెహమాన్, సత్యనారాయణ, నారాయణదాసు పాల్గొన్నారు.



ఘనంగా జాతీయ ఐక్యతా దినోత్సవం

- ఐక్యత ప్రతిజ్ఞ చేసిన ప్రొఫెసర్లు
- వారానికోసారి ఖాదీ వస్త్రాలు ధరించాలని పిలుపు



ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రతిజ్ఞ చేస్తున్న ప్రొఫెసర్లు

ఏజీవర్సిటీ: రాజేంద్రనగర్‌లోని కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం, ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో దేశ తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లబాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, విద్యార్థులు, అధ్యాపకులతో ప్రతిజ్ఞ చేయించారు. దేశ సమైక్యత, సమగ్రతలకు సర్దార్ వల్లబాయ్ పటేల్ చేసిన కృషి స్ఫూర్తి దాయకమని కొనియాడారు. ఉద్యాన విశ్వవిద్యాలయం అసోసియేట్ డీన్ డాక్టర్ ప్రశాంత్ మాట్లాడుతూ.. దేశ సమగ్రత సార్వభౌమత్వం ఐక్యతను పెంపొందించుకోవడానికి ఇలాంటి కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందన్నారు. యువత దేశ సమైక్యత, అభివృద్ధికి నడుం భిగించి ముందుకు నడవాలని కోరారు. దీంతో పాటు ఖాదీ మహోత్సవాన్ని నిర్వహించారు. ప్రతి ఒక్కరూ వారంలో ఒకరోజు ఖాదీ వస్త్రాలను ధరించాలని కోరారు. ఎన్ఎస్ఎస్ యూనిట్- 1, యూనిట్- 2 ప్రోగ్రామ్ అధికారులు సంతోషిని, మానస, అసిస్టెంట్ ప్రొఫెసర్లు సాయికృష్ణ, అశ్వినికుమార్, నిరోషా, నాగహర్షిత, శ్రీరాములు, శ్రీనివాసులు, శ్రీనాథ్, ప్రవల్లిక, వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయంలో పాల్గొన్న విద్యార్థులు, అధ్యాపకులు

నారమ్స్‌లో గ్లోబల్ బయో ఇండియాపై అవగాహన



సదస్సులో పాల్గొన్న శాస్త్రవేత్తలు, అధ్యాపకులు

ఏజీవర్సిటీ: జాతీయ వ్యవసాయ పరిశోధన నిర్వహణ సంస్థ (నారమ్స్)లో గ్లోబల్ బయో ఇండియా - 2023 పై రోడ్డు షో, అవగాహన కార్యక్రమం నిర్వహించారు.డిసెంబర్ 4న న్యూఢిల్లీలో బయోటెక్నాలజీ ఇండస్ట్రీ రిసెర్చ్, గ్లోబల్ బయో ఇండియా సదస్సును నిర్వహించనుంది. గ్లోబల్ ఇండియాతో పాటు బయో ఫార్మా, బయో ఇండస్ట్రియల్, బయో ఎనర్జీ, బయో సర్వీసెస్ రంగాల స్టార్టప్‌లోని అవకాశాలపై కీలక సవాళ్లపై దృష్టి సారిస్తుంది. ఈ సందర్భంగా సీనియర్ మేనేజర్ శ్రీమతి అర్షి మోహబూబ్ దీని గురించి వివరించారు. నారమ్స్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు, రాకేష్ మోవా, పక్కిరెడ్డి, అరవింద్ మోడీ, సుప్రియ నారమ్స్ శాస్త్రవేత్తలు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

సత్తా చాటే సమయం వచ్చింది..!

జంగ్ తెలంగాణ 2023



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

మణికొండ: కాంగ్రెస్ పార్టీ సత్తా చాటి రాబోయే ఎన్నికల్లో మన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుని పేదలు, రాష్ట్ర ప్రజలకు నిజమైన అభివృద్ధి, సంక్షేమం అంటే ఏమిటో చూయించాల్సిన సమయం వచ్చిందని కాంగ్రెస్‌ఎమ్మెల్యే అభ్యర్థి కస్తూరి నరేందర్‌ముదిరాజ్ అన్నారు. మంగళవారం నార్సింగి మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షుడు అశోక్‌యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక వర్గాలను మోసం చేసి పరిపాలన చేసిందన్నారు.

◆ గండిపేట మండలంలో ఉన్న ఒక్క దళితుడికి దళితబంధు రాలేదని, మండల వాసులకు డబుల్ బెడ్రూం ఇళ్లు రాలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇళ్లు లేని వారికి ఇందిరమ్మ ఇంటి స్థలాలు, రాజీవ్‌గృహకల్ప, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రేషన్‌కార్డులు, పెన్షన్‌లను ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే అన్ని వర్గాల వారికి మేలు జరిగేలా 6 సంక్షేమ పథకాలను ఇప్పటికే పార్టీ ప్రకటించిందని, వాటిని ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలన్నారు. నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి పోలింగ్ బూత్‌లోనూ మెజార్టీ రావడమే ధ్యేయంగా నాయకులు, కార్యకర్తలు సైనికులుగా పనిచేయాలన్నారు. నాయకులు కిరణ్‌కుమార్, కిరణ్, గండయ్య, యాదగిరి, వేణుగౌడ్, వినోద్‌కుమార్‌లతో పాటు పెద్దఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం..

అత్తాపూర్: తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ రుణం తీర్చుకునేందుకు రాష్ట్ర ప్రజలు ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చినట్లు ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నరేందర్ ముదిరాజ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా అత్తాపూర్ పార్టీ కార్యాలయంలో మంగళవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ముఖ్య కార్యకర్తల సమావేశం అత్తాపూర్ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి జి.ప్రవీణ్ రెడ్డి, డివిజన్ ఇన్‌చార్జ్ గోవర్ధన్‌రెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కొండకళ్ల నాగేందర్ రెడ్డిల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. ఇంటలిజెన్సీ నివేదికల ప్రకారం 72-80 స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటూ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. భాస్కర్‌గౌడ్, కొండకళ్ల నాని, బి-బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఖలీద్, గుమ్మకొండ హనుమంత్ రెడ్డి, ఎస్.రవీందర్, బండారి రమేశ్, రమాదేవి, శ్రీకాంత్‌రెడ్డి, రమాదేవి, మానసారెడ్డి, ప్రవళిక, లక్ష్మణ్‌ముదిరాజ్, చెరుకుపల్లి రంజిత్‌రెడ్డి, పిట్టల శ్రీశైలం ముదిరాజ్ తదితరులున్నారు.



నరేందర్ ముదిరాజ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

సర్దార్ పటేల్‌కు ఘన నివాళి



పటేల్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



వల్లబాయ్ పటేల్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నేతలు

మణికొండ: దేశ ఐక్యతకు పాటుపడిన మనదేశ తొలి హోంమంత్రి సర్దార్ వల్లబాయ్ పటేల్ 148వ జయంతిని పురస్కరించుకుని జాతీయ ఐక్యత దినోత్సవంగా బీజేపీ నాయకులు నిర్వహించుకున్నారు. మణికొండ మున్సిపాలిటీ బీజేపీ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ కె.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. దేశంలోనే అనేక సంస్థానాలను ఒకచోటుకు చేర్చి దేశ ఐక్యతకు వల్లబాయ్‌పటేల్ ఎంతో కృషి చేశారన్నారు. హైదరాబాద్ సంస్థానాన్ని సైతం నిరంకుశ నిజాం పాలకుల నుంచి విముక్తి కలిపించి మనకు స్వాతంత్ర్యాన్ని సాధించి పెట్టిన ఆయనకు దక్కిందన్నారు. పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు సి.బీరప్ప, ప్రధాన కార్యదర్శులు కె.శ్రీనివాస్‌రెడ్డి, కె.నర్సయ్యచారి, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం. రాఘవరెడ్డి, నాయకులు వెంకట్‌చారి, రవికాంత్‌రెడ్డి, వినోద్, రాములు, రంగబాబు, దిలీప్ కక్కడ్, సతీష్, రాజేష్ తదితరులున్నారు.

తెలంగాణ విముక్తి ప్రదాత సర్దార్ వల్లభాయ్ పటేల్...

అత్తాపూర్: తెలంగాణ విముక్తి ప్రదాత సర్దార్ వల్లభాయ్ పటేల్ అని అత్తాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు సాబాద విజయ్‌కుమార్ అన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ అత్తాపూర్ చౌరస్తాలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 148వ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చెవేళ్ల పార్లమెంటు కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. భారత్‌కు 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చినా... తెలంగాణకు 1948 సెప్టెంబర్ 17న వచ్చిందన్నారు. అప్పటి నిజాం నవాబుల నిరంకుశ పాలనను అంతమొందించి తెలంగాణ తల్లికి రాష్ట్ర ప్రజలకు విముక్తిని కలిగించి తెలంగాణ రాష్ట్రాన్ని భారతదేశంలో విలీనం చేసిన పటేల్ గొప్ప నాయకుడని కొనియాడారు. అసెంబ్లీ కన్వీనర్ పొన్నమోని మల్లేష్‌యాదవ్, సత్యనారాయణముదిరాజ్, రాచూరి రాజశేఖర్, సోల్కర్‌రెడ్డి, జయానంద్‌రెడ్డి, కిరణ్‌చారి, కృష్ణ, నవీన్, సాయియాదవ్, శ్రీనివాస్‌గౌడ్, లవకుమార్, జగన్నాథ్ రెడ్డి, శ్రీరాములు తదితరులున్నారు.

కార్యకర్తలకు ఎమ్మెల్యే దిశా నిర్దేశం

బండ్లగూడ: ప్రతి నాయకుడు, కార్యకర్త ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమాలను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. మైలార్‌దేవ్‌పల్లిలోని ఆయన నివాసంలో మంగళవారం బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి ఎలా తీసుకెళ్లాలో నాయకులకు దిశా నిర్దేశం చేశామన్నారు. గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. కార్పొరేషన్ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్, డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు ఆర్యవైశ్యుల మద్దతు



గజమాలతో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను సత్కరిస్తున్న దృశ్యం

మైలార్‌దేవ్‌పల్లి: అన్ని వర్గాల వారిని ఆదరించే పార్టీ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ఒక్కటేనని ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. మంగళవారం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లోని అమ్మ గార్డెన్‌లో ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వచ్చే ఎన్నికల్లో ఆర్యవైశ్యుల మద్దతు బీఆర్ఎస్ పార్టీకి ఉంటుందని, ఆర్యవైశ్య సంఘం పెద్దలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ.. రాజేంద్రనగర్ ప్రజలు తమ ఓటుతో గత మూడుసార్లు అసెంబ్లీకి పంపించారన్నారు. మరోసారి అసెంబ్లీకి పంపించేందుకు అన్ని వర్గాల వారు ముందుకొస్తున్నారని తెలిపారు. ఆర్యవైశ్య మహసభల ఆర్గనైజింగ్ సెక్రటరీ గణేష్‌గుప్తా శివరాంపల్లి ఆర్యవైశ్య కులపెద్దలు పాల్గొన్నారు.

అభివృద్ధికి అండగా నిలవండి..!



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

మణికొండ: పోరాడి సాధించుకున్న తెలంగాణను అన్ని రంగాల్లో మార్గదర్శకంగా అభివృద్ధి చేయటంతో పాటు అన్ని వర్గాల వారిని కడుపులో పెట్టుకుని చూసుకుంటున్న ప్రభుత్వానికి అండగా నిలవాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. మణికొండ మున్సిపాలిటీ కేంద్రంలోని ల్యాంకోహిల్స్ వాసులతో బీఆర్ఎస్ నాయకుడు కొనతం లక్ష్మణ్‌గౌడ్ ఏర్పాటు చేసిన ఆత్మీయసమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అన్ని వర్గాల వారి అభ్యున్నతికి అనేక పథకాలను ప్రవేశపెట్టి వాటితో లక్షలాది మంది జీవితాలను మార్చుతున్న ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. హైదరాబాద్‌నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయటంతో పాటు అనేక సంస్థలు వచ్చి స్థిరపడి నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చేలా చేస్తున్న ఘనత ఐటీ మంత్రి కేటీఆర్‌కు దక్కుతుందని కొనియాడారు. అన్ని రకాల సర్వేల్లో మరోమారు బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడుతుందనే వస్తున్నాయని, అదే జరిగితీరుతుందని ధీమా వ్యక్తం చేశారు. స్థానికంగా అన్ని రకాల అభివృద్ధి పనులను చేపట్టామని, భవిష్యత్తులో మరిన్ని చేయాల్సి ఉందన్నారు. బీఆర్ఎస్ పార్టీ గండిపేట మండల సమన్వయకర్త, మాజీ ఎంపీపీ తలారి మల్లేష్, బీఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కె.రామకృష్ణారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బి.శ్రీరాములు, కౌన్సిలర్లు పి.శైలజ, నవీన్‌కుమార్, నాయకులు సీతారం, కె.లక్ష్మణ్‌గౌడ్, ల్యాంకోహిల్స్ నివాసితుల అసోసియేట్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

నార్సింగిలో బీఆర్ఎస్‌లో చేరికలు..

బీఆర్ఎస్ ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై రాబోయే ఎన్నికల్లో పార్టీ గెలుపుకు కృషి చేసేందుకు పలువురు పార్టీలో చేరుతున్నారని గండిపేట మండల పార్టీ సమన్వయకర్త, మాజీ ఎంపీపీ తలారి మల్లేష్, మున్సిపల్ వైస్ చైర్మెన్ జి.వెంకటేశ్‌యాదవ్‌లు అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ కేంద్రంలో ఇంటింటి ప్రచారం చేశారు. కౌన్సిలర్లు పత్తి శ్రీకాంత్‌రావు, పత్తి ప్రవీణ్‌కుమార్, కో- ఆప్షన్ సభ్యుడు మహమూద్ తదితరులున్నారు.

జోరుగా ఇంటింటి ప్రచారం..

బండ్లగూడ: బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దిన ఘనత రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌కే దక్కుతుందని కార్పొరేషన్ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ అన్నారు. మంగళవారం బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 13, 15వ డివిజన్‌లలో బీఆర్ఎస్ పార్టీ ప్రచారాన్ని నిర్వహించారు. డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, కో- ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రతి ఇంటికి తిరిగి జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మహేందర్‌గౌడ్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్పొరేషన్ పరిధిలోని ప్రతి గడపకు వెళ్లి బీఆర్ఎస్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమాలను వివరిస్తున్నామన్నారు. డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సురేష్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ రాందాస్ ముదిరాజ్, కార్పొరేటర్లు సాగర్‌గౌడ్, మాలతీనాగరాజు, చంద్రశేఖర్, సంతోషిరాజిరెడ్డి, పద్మావతిపాపయ్య, రవీందర్‌రెడ్డి, అస్లాంబిన్ అబ్దుల్లా, సీనియర్ నాయకులు నాగరాజు, సుందర్‌గౌడ్, పాపయ్యయాదవ్, గోపాల్‌ముదిరాజ్, అంతారం నరేష్, విష్ణువర్ధన్, యువజన అధ్యక్షుడు మల్లేష్‌యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సాయిబాబా, కార్యకర్తలు తదితరులున్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం..

రాజేంద్రనగర్: బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అంతా సమిష్టి కృషితో ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అభివృద్ధిని వివరిస్తూ.. కారు గుర్తుకు ఓటు వేయాలని కోరాలని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ సూచించారు. శివరాంపల్లి ప్రాంతానికి చెందిన పార్టీ సీనియర్ నాయకుడు బండారి శంకర్ ఆధ్వర్యంలో స్థానికులు ఎమ్మెల్యేను ఆయన నివాసంలో మంగళవారం కలిసి ఘనంగా సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ... సంక్షేమ పథకాలను చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ ఓట్లు అడగాలని సూచించారు. అందరూ సమిష్టి కృషితోనే పార్టీ గెలుపుకోసం కృషి చేయాలన్నారు. కార్పొరేటర్ అర్చనాజయప్రకాశ్, మహేందర్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, జయప్రకాశ్, ప్రభాకర్‌రెడ్డి, శ్రీను, విక్కీ, వెంకటేష్, సాయిముదిరాజ్, విక్రం, చింటూ, సాయి, రాకేష్, చిన్నా, రాజు తదితరులున్నారు.



ల్యాంకోహిల్స్ నివాసితులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

మైలార్‌దేవ్‌పల్లి: రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధిని చూసి బీజేపీ కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారు. మంగళవారం ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ నివాసంలో పద్మశాలిపురం ప్రాంతానికి చెందిన 50 మంది బీజేపీ కార్యకర్తలు రమేష్ ఆధ్వర్యంలో ప్రకాష్‌గౌడ్ బీఆర్ఎస్ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. డివిజన్‌లోని యూత్ బీజేపీ పార్టీని వదిలి గెలిచే పార్టీలోకి వస్తున్నారని, ఎన్నికల్లోపు ఇతర పార్టీలో ఉన్న కార్యకర్తలు బీఆర్ఎస్‌లోకి వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. సాయి, వినయ్, శ్రీకాంత్ ఉన్నారు.



నార్సింగిలో బీఆర్ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్ నాయకులు



13వ డివిజన్ ప్రచారంలో పాల్గొన్న మున్సిపల్ మేయర్ మహేందర్‌గౌడ్



ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ను సన్మానిస్తున్న బండారి శంకర్

ఉచిత వైద్య శిబిరం




వైద్యశిబిరంలో పాల్గొన్న నిర్వాహకులు డాక్టర్ నరేష్

రాజేంద్రనగర్: మన్నా హెల్త్‌కేర్ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్‌లోని ఆదర్శ విద్యాలయ హైస్కూల్‌లో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. మంగళవారం మన్నా మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు, బిషప్ ఎర్నెస్ట్ కొమానపల్లి జయంతి సందర్భంగా మన్నా హెల్త్‌కేర్ నిర్వాహకులు డాక్టర్ నరేశ్, రోజ్ లిన్ దంపతుల ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కంప్లీట్ బ్లడ్ పిక్చర్ (సీబీపీ), లిపిడ్ ప్రొఫైల్, లివర్ ఫంక్షన్ టెస్ట్ (ఎల్ఎఫ్‌టీ), కిడ్నీ టెస్ట్ (ఆర్ఎఫ్‌టీ), బ్లడ్ గ్లూకోస్, సీరం కాల్షియం, థైరాయిడ్ ప్రొఫైల్, క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులను నిర్వహించారు. ఆదర్శ విద్యాలయ హైస్కూల్ కరస్పాండెంట్ శరవన్‌కుమార్, కళ్యాణిల ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉచిత వైద్య శిబిరంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఉద్యోగులు, డ్రైవర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల పరిసర బస్తీలకు చెందిన 120 మందికి పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ నరేష్, సిస్టర్ రోజ్‌లిన్, డాక్టర్ రోజా, సిస్టర్ కళావతి, వేణుగోపాల్, జగదీశ్, జయప్రకాష్, నిస్సి, బ్లెస్సి, ఆదర్శ విద్యాలయ హైస్కూల్‌కు చెందిన రాంబాబుయాదవ్, ప్రిన్సిపాల్ గిరిజాదేవి, వైస్ ప్రిన్సిపాల్ అఫ్సర్ షాహీన్, నమ్రత తదితరులున్నారు.

హమీదుల్లానగర్‌లో..

శంషాబాద్ రూరల్: మండలంలోని హమీదుల్లానగర్‌లో ఉన్న ఉర్స్ షరీఫ్ దర్గా వద్ద మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. రోగులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, మందులను పంపిణీ చేశారు. నిర్వాహకులు ఎండీ.మహబూబ్, సర్పంచ్ సతీష్‌కుమార్, బీజేపీ నాయకులు శ్రీధర్, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీకి ఘన నివాళి



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి నరేందర్

అత్తాపూర్: అత్తాపూర్ కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు గొంది ప్రవీణ్‌రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కస్తూరి నరేందర్ ముదిరాజ్ ఆమె విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని సుందరంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోవర్ధన్‌రెడ్డి, ముద్దగౌని భాస్కర్‌గౌడ్, కొండకళ్ల నాగేందర్‌రెడ్డి, రవీందర్‌గౌడ్, శ్రీకాంత్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, నాగరాజు, బండారి రమేష్, మాజీ కౌన్సిలర్ రవీందర్, హరి, రమాదేవి, పుష్పలత, కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దివ్యాంగులకు సౌకర్యాలు కల్పించాలి

రాయదుర్గం: శాసనసభ ఎన్నికల సందర్భంగా పోలింగ్ రోజు దివ్యాంగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అన్ని సౌకర్యాలు కల్పించాలని శేరిలింగంపల్లి దివ్యాంగుల పట్టణ సమాఖ్య నాయకులు కోరారు. జీహెచ్ఎంసీ శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, డిప్యూటీ కమిషనర్ రజనీకాంత్‌రెడ్డిలను కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద దివ్యాంగుల కోసం వీల్ చైర్లు, ర్యాంపులు నిర్మించాలని కోరారు. పట్టణ సమాఖ్య అధ్యక్షుడు మేకల అశోక్‌కుమార్ ముదిరాజ్, రషీద్ ,కుమార్ పాల్గొన్నారు.